## పేరుకే పేదల హాస్పిటల్...

- వైద్యం నీల్ అల్లాడి పాల్ రాజ్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 21/ అక్షరం న్యూస్ :
మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఏఎంసీ కాలనీలో నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ.... భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పేరుకే పేదల వైద్యం , అనేక ప్రాంతాల నుండి వైద్యం కోసం పేదలు ఏరియా హాస్పిటల్ కి వస్తే వైద్యం అందని ద్రాక్షలా మారిందని, సరైన టైంలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వలన ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకోలేక ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం 200 పడగల హాస్పిటల్ లో ఉండాల్సిన వైద్యులను నర్సింగ్ సిబ్బంది ని ఏర్పాటు చేయడంలో అలసత్వం ప్రదర్శించడం వల్ల ప్రైవేట్ హాస్పిటల్లో డబ్బులు పెట్టలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 200 పడకల ఆసుపత్రిలో వైద్యం మిద్యగా మారిందని, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్యం అందక ప్రైవేటు హాస్పిటల్ వెళ్తున్నారనీ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 200 పడకల ఆసుపత్రిలో ఉండవలసినటువంటి డాక్టర్లను, నర్సింగ్ స్టాప్ ను పూర్తి స్థాయిలో వైద్య సదుపాయం పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాంతి రాజు, రాజేష్, బర్ల రామకృష్ణ, ఏసు, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో అలరించిన బాలసుబ్రమణ్యం సంగీత లహరి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 21/అక్షరం న్యూస్ :పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం పట్టణంలో ఆదివారం నాడు నటరాజ్ ఎంటర్టైన్మెంట్స్ అండ్ ఈవెంట్ వారి ఆధ్వర్యంలో ఎస్పీ బాలసుబ్రమణ్యం సంగీత లహరి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. భద్రాచలంలోని గుప్తా కన్వెన్షన్ మందు జరిగిన ఈ కార్యక్రమాన్ని భద్రాచలం శాసనసభ్యులు తేల్లం వెంకటరావు ప్రారంభించగా ఆత్మీయ అతిథులుగా హైకోర్టు జడ్జి భీమపాక నగేష్ పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్ , బుడగం శ్రీనివాస్ పాల్రాజ్ కాలేజీ చైర్మన్ వరలక్ష్మి తో పాటు పాల్గొన్నారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులు బాలు పాడిన పాటలు పాడి బాలు గారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నటరాజ్ ఈవెంట్స్ ఆర్గనైజర్ నటరాజ్ (కింగ్) తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పరిమళించిన రాజుపేట ఫైవ్ లైన్స్ యూత్ మానవత్వం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 21/ అక్షరం న్యూస్ : పట్టణంలోని రాజుపేట కాలనీ ఫైవ్ లైన్స్ యూత్ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. లివర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చంద్రుగొండ నాగరాజు కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేసి సహకారాన్ని అందించారు. గత నెల రోజులుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగరాజు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వైద్యులు హైదరాబాద్‌కు తరలించాల్సిందిగా సూచించారు. అయితే నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం చేయించుకునే స్తోమతలేదని భార్య చంద్రుగొండ అరుణ సోషల్ మీడియా ద్వారా ప్రజలకు సహాయం కోరింది.ఆ విజ్ఞప్తిని గమనించిన ఫైవ్ లైన్స్ యూత్ తక్షణమే స్పందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. యువకుల ఈ ఉదారతను స్థానికులు ప్రశంసిస్తూ "ఇలాంటి సేవాభావం ప్రతి యువకుడిలో ఉండాలి" అని అభిప్రాయపడ్డారు. నాగరాజు భార్య, తల్లి తమ కుటుంబానికి అండగా నిలిచిన యువకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో యూత్ సభ్యులు రావుల అనిల్ కుమార్, కింతాడ మణికంఠ, నూకల కిరణ్, కిషోర్ చంద్రకాంత్, పృధ్వీరాజ్, ఈశ్వర్, సుమంత్, దుర్గాప్రసాద్, గౌతమ్, సంతోష్ తో పాటు పెద్దలు మార్కాపురం సీతారాములు, వీరభద్రం, ఆర్ఎంపీ వైద్యుడు డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఊరు ఊరికో జమ్మి చెట్టు..

# గుడి గుడికో జమ్మి చెట్టు.. కార్యక్రమం





- **ఆంజనేయస్వామి దేవస్థానం ఆవరణ లో చెట్టు నాటిన మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తక్కళ్ల పల్లి రాజేశ్వరరావు**

కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 21/అక్షరం న్యూస్: హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ఆంజనేయ దేవస్థాన ఆవరణలో జమ్మి మొక్కను నాటిన జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు . ఈ సందర్భంగా మాజీ చైర్మన్రాజేశ్వర్ రావు, దిలీప్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మిని ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. పుట్ట మధు మూడు సంవత్సరాల ముందు నాటిన జమ్మి మొక్కను అందరికి చూపించి అందరికి వివరించారని అన్నారు.వేదకాలం నుంచి అత్యంత ప్రతిష్ట కలిగిన చెట్టుగా, భక్తి పూర్వకంగా అందరూ పూజించుకునే జమ్మి చెట్లును తెలంగాణ రాష్ట్ర వృక్షంగా ప్రభుత్వం గుర్తించింది. అయితే అనేక కారణాలతో అంతరించిపోతున్న జమ్మి చెట్లను దాని విశిష్టత రీత్యా ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో ఉండేలా.. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తరపున ఊరు ఊరుకో జమ్మి చెట్టు %-% గుడిగుడికో జమ్మి చెట్టు నినాదాన్ని జోగినపల్లి సంతోష్ కుమార్ తీసుకున్నందుకు అందరి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, మాజీ కౌన్సిలర్ గాజుల భాస్కర్, చెప్యాల రాజేశ్వర్ రావు, ప్రేమ్, మనోజ్, చింటు, శ్రీకాంత్, మణిదీప్, మనోజ్ స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆవేశం, ఆకాంక్ష, ఆశయం కలిస్తే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ





కరీంనగర్/హుజూరాబాద్,/ సెప్టెంబర్ 21/అక్షరం న్యూస్: హుజూరాబాద్ ఆవేశం, ఆకాంక్ష, ఆశయం కలిస్తే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని పద్మశాలి సంఘం నాయకులు అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు ఆదివారం పట్టణంలోని డిపో క్రాస్ వద్ద ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన తెలంగాణ ఉద్యమ సమయంలో చూపించిన తెగువను, పోరాటాన్ని, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటానికి నిలువెత్తు నిదర్శనం బాపూజీ అని అన్నారు. నిజాం పాలనపై నిప్పుల యుద్ధం చేసిన వీరుడు బాపుజీ అని, నిజాం పాలనను అంతమొందించడానికి తిరుగుబాటుకు వ్యూహరచన చేసింది బాపూజీనేనని అన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూనే తెలంగాణ సమస్యల మీద అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. ఇంటి పేరు లాగనే ఆయనది కొండంత వ్యక్తిత్వం అని అన్నారు. దక్కన్ ప్రాంతంలో ప్రజలు పడుతున్న బాధలను చూసి చలించి, ప్రత్యేక రాష్ట్రం తప్ప మరో దారి లేదని విశ్వసించి, తెలంగాణ ఉద్యమానికి బాపూజీ నాంది పలికారు. తెలంగాణ ఆకాంక్ష కోసం మంత్రి పదవిని కూడా లెక్క చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడికాల భాస్కర్, చిలుక మారి శ్రీనివాస్, మంచికట్ల వెంకట్రాజం, మంద రమేష్, విడపు రాజు, చందుపట్ల జనార్దన్, కామని రవీందర్, కొండా గణేష్, సంగెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటి కార్యవర్గం ఎన్నిక

హుజూరాబాద్ పట్టణంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కార్యవర్గ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా మంచికట్ల వెంకట్రాజం, విడపు రాజు, మంద రమేష్, చందుపట్ల జనార్ధన్, కామని రవీందర్ ఎన్నికయ్యారు. కమిటీ అధ్యక్షులుగా కుడికాల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కొండా గణేష్, ఉపాధ్యక్షులుగా చిలుకమారి శ్రీనివాస్, సంగెం సత్యనారాయణ, సబ్బని రాజేందర్కోశాధికారిగా సబ్బని శివాజీ, కార్యదర్శులుగా పోతరాజు సంపత్, కూరపాటి రామచంద్రం, సంయుక్త కార్యదర్శులుగా బాషబత్తిని రమేష్, వేముల రమేష్, ఇప్పలపల్లి నరేష్, ఇప్పకాయల సాగర్, కార్యవర్గ సభ్యులుగా బండారి సదానందం, చిలుకమారి సత్యరాజు, అడపు సూర్యనారాయణ, మార్త రవీందర్, తలకొక్కుల రమేష్, కుడికాల సాయి, ఆడెపు సమ్మయ్య, జడల చిరంజీవి, కేదాసి శ్రీధర్, మండల యాదగిరి, ఇప్పలపల్లి చంద్రశేఖర్, బత్తుల సత్యం, మ్యాకం రాజగోపాల్, కుసుమ రవీందర్, దొంత వెంకటయ్య, తాటిపాముల దేవేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ.. బాపూజీ విగ్రహ ఏర్పాటుకు సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. అలాగే ఎన్నికకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆదివాసీల పైన ఫారెస్ట్ దాడులు ఆపాలి

- ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి నిర్వహించాలి




మాజీ ఎంపీ. టీఏజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిడియం బాబురావు

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 21/ అక్షరం న్యూస్ :పోటీ చేసుకుంటున్న ఆదివాసి గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల దాడులను ఆపాలని ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సి నిర్వహించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మీడియా బాబురావు డిమాండ్ చేశారు ఆదివారం పట్టణం లోని చందారావు భవనంలో టిఏజిఎస్ జిల్లా అధ్యక్షులు గౌరీ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎంపీ మిడియం బాబురావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తరతరాలుగా ఆదివాసీలు సాగు చేస్తున్న భూములలో ఫారెస్ట్ అధికారులు పత్తి మొక్కలు మరియు ఇతర పంటలను ధ్వంసం చేయడం ఆదివాసీల జోలికొస్తే ఊరుకో ఫారెస్ట్ అధికారులు దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సాగు చేస్తున్న ఆదివాసి లందరూకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలి కోరారు. ఈ ఏజెన్సీ ప్రాంతంలో అనేకమంది ఆదివాసి నిరుద్యోగులు చదువులు పూర్తి చేసుకుని ఎటువంటి ఉద్యోగ ఉపాధి లేకుండా నిరుద్యోగులుగా ఉన్న వారందరికీ ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీగా ఉన్న ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను అసలైన ఆదివాసీలతోనే భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి ని వెంటనే నిర్వహించాలని కోరారు, జీవో నెంబర్ 3 ని గవర్నర్ ఆర్డినెన్స్ ద్వారా చట్ట రూపకల్పన చేయాలని లేదంటే రానున్న రోజుల్లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నేను ఇస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు పాయం నరసింహారావు, మడివి రమేష్,సోయం జోగారావు, కుంజా శ్రీను, దుబ్బ గోవర్ధన్, సోడేం ప్రసాద్, మడకం సతీష్, కొమరం కాంతారావు, కాకా హనుమంతరావు, కుంజా విజయ, రవ్వ సారిక, పోడియం వెంకటేశ్వర్లు, మోకాలు రమేష్, సున్నం ప్రవీణ్, మాడెం రమేష్, తిరుపతిరావు పాల్గొన్నారు.

## టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్ ను పరామర్శించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/21 సెప్టెంబర్/ అక్షరం న్యూస్: ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురై చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్ ను వారి స్వగృహంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.


## గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/21 సెప్టెంబర్/ అక్షరం న్యూస్: గ్రేటర్ ఎక్స్ లెన్సీ అవార్డు గ్రహిత టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములును సుజాతనగర్ లోని వారి నివాసంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవలకు చిరునామా, నమ్ముకున్న కార్యకర్తలకు అండగ ఉండే నాగా సీతారాములు మరెన్నో పురస్కారాలు అందుకోవాలని అభిలాశించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా కోర్ట్ నియాయవాదులు తెల్లబోయిన రమేష్, వేల్పుల సుధాకర్, నన్నెబోయిన రాంబాబు, ఇమ్మడి రవి, మరియు ఓబిసి కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు అమడగాని జయప్రకాష్, సుజాతనగర్ మండల ఓబీసీ అధ్యక్షులు కసనబోయిన.లక్ష్మణ్, ఓబీసీ నాయకులు బొబ్బల.వెంకట్ యాదవ్, రవికాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు తేజావత్ శ్రీను, కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో దసరా శ్రీరామ శరన్నవరాత్రులు

- ఆలయ కార్య నిర్వహణ అధికారి కంది సుధాకర్



కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 21/అక్షరం న్యూస్: శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నందు దసరా శ్రీరామ శరన్నవరాత్రులు సోమవారం (తేదీ 22-09-2025 )నుండి (తేదీ04-10-2025) వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కంది సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తేదీ 02-10-2025 గురువారం రోజున విజయదశమి సందర్భంగా ఆలయంలో ఉదయం 6 గంటలకు నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు వాహన పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు దేవాలయం నందు శమిపూజ నిర్వహించి గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా స్వామి వారుభక్తులకు దర్శనమిస్తారాని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు.

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు



రామగిరి, (పెద్దపెల్లి జిల్లా ) సెప్టెంబర్ 21 అక్షరం న్యూస్

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని జోన్ -1 లో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు అత్యంత ఉత్సాహంగా, సాంస్కృతిక వాతావరణంలో జరిగాయి. మహిళలు, చిన్న పిల్లలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఒకచోట చేరి సంప్రదాయ గీతాలతో బతుకమ్మ ఆడుతూ సంబరాలు జరిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ తెలంగాణ అస్తిత్వానికి ప్రత్యేక గుర్తింపుని తెచ్చిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఓదెల గ్రామంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 21(అక్షరం న్యూస్)

కొండా లక్ష్మణ్ బాబుజి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు

ఓదెలలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాబూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాబుకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .

తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడు మాజీ మంత్రివర్యులు తెలంగాణ బాపూజీ చేనేత పద్మశాలి సమాజానికి తన వంతు సేవలు అందించడమే కాకుండా తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన పితామహుడు ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నీవల్ల అర్పించుకోవడం జరిగిందని అన్నారు ఈ ..కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ చీకట్ల మొండయ్య క్యాతం వెంకటేశ్వర్లు మెరుగు భీష్మ చారి సారంగం క్యాతం రాజేంద్రప్రసాద్ తాటికొండ రామచంద్రం పరంధాములు లింగమూర్తి మల్లేశం శంకర్ కుమార్ క్యాతం సత్తయ్య రమేష్ బూర రామచంద్రం కొంపెల్లి రమేష్ అరకుల సదానందం మరియు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజావాణి రద్దు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/21 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహించనుండటంతో, జిల్లా అధికారులంతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఈ కారణంగా (22-09-2025) జరగవలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి రేపు జిల్లా కార్యాలయానికి ప్రజావాణి కోసం దరఖాస్తులు ఇవ్వడానికి రాకూడదని కలెక్టర్ సూచించారు.

## రిజర్వేషన్ లంబాడీలకు రాజ్యాంగం కల్పించిన హక్కు

- ఘనంగా గిరిజన లంబాడిల రిజర్వేషన్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలు
- లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/21 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :

లంబాడి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద జరిగిన జరిగిన గిరిజన లంబాడీల రిజర్వేషన్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలను అనంగా నిర్వహించే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం భారత రాజ్యాంగానికి పుష్పాభిషేకం చేసి నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబధంగా ఆర్టికల్ 342 క్లాజ్ 1 ప్రకారం లంబాడీలు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ రిజిస్టార్ జనరల్ ఆఫ్ ఇండియా, కేంద్ర ఎస్టీ కమిషన్, పార్లమెంటు ఉభయ సభలలో ఆమోదం పొంది భారత రాష్ట్రపతిచే సెప్టెంబర్ 18, 1976లో ర నోటిఫికేషన్ గెజిట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర లంబాడీలు రాజ మార్గంలో ఎస్టీలుగా తేల్చబడ్డారని స్వతంత్ర భారతదేశంలో 20 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర లంబాడీలు ఎస్టీ రిజర్వేషన్ ఫలాలు అందక తీవ్రంగా నష్టపోయారని నేటికి విద్య,ఉద్యోగ, రాజకీయ వాటాల్లో గిరిజన జనాభాలో 70% ఉన్న లంబాడి తీవ్ర అన్యానికి గురవుతున్నారని కానీ కొంతమంది లంబాడీలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెర వెనుక ఫోటోలు చేస్తున్న వారికి త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు గిరిజన చట్టాలైన 1/70, పెస,5%ష్ట్ర% షెడ్యూల్ ను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, న్యాయవాది - లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్, చుంచుపల్లి మాజీ ఎంపీపీ శాంతి బాయి,జుంకిలాల్, గోబ్రియా నాయక్, లాలు నాయక్, టి టి ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, లావూరి శ్రీనివాస్ నాయక్, గూగులోతు,శ్రీను నాయక్ , హరియ నాయక్, దేవిలాల్ నాయక్ గిరజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షు హథీరాం నాయక్, బాబూలాల్ నాయక్, గాంధీ నాయక్ బోడ కృష్ణ నాయక్,బాలు నాయక్ , పంతుల నాయక్, బాబు నాయక్,

## అమావాస్య అన్నదానం... మహాభాగ్యం

- పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగాసీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/21 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:

అమావాస్యను పురస్కరించుకొని అన్న సంతర్పణ చేయడం అభినందనీయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు అన్నారు. సోమవారం కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ వద్ద అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో చేపట్టిన అన్న సంతర్పణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అన్న సంతర్పణ చేయడానికి ముందుకు వచ్చిన ప్రముఖులకు వారి కుటుంబసభ్యులకు దేవుడి ఆశీస్సులు ఉండాలని, చేస్తున్న ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు తాటిపల్లి శంకర్ బాబు, కొదుమూరి శ్రీనివాసరావు, కంబంపాటి రమేష్,కోనేరు.పూర్ణ, గునపాటి ఆనంద్, జీవీ, వీరభద్రం, అచ్యుతం, రోజా,నగేష్, అనంతం, సత్యనారాయణ, ఉమా మహేశ్వరరావు, సాంబశివరావు, మురళి , సురేష్ పలువురు పురప్రముఖులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 21 అక్షరం న్యూస్: స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ తొలి తరం ఉద్యమకారుడు తెలంగాణ పోరాట యోధుడు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశాలి ముద్దుబిడ్డ ఆశ్చర్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని భక్త మార్కండేయ స్వామి ఆలయ ఆవరణలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా దాసరి ఉష పాల్గొన్నారు అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ తొలి మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు 1969 లో తన మంత్రి పదవిని కూడా వదులుకున్న త్యాగదనుడని కొనియాడారు నిజం వ్యతిరేక పోరులో ఒకవైపు పాల్గొంటునే మరోవైపు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వందేమాతరం క్విట్ ఇండియా ఉద్యమంలోను కొండా లక్ష్మణ్ బాపూజీ భాగస్వామి అన్నారు ప్రజలకు సేవ చేయడంతో పాటు నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి లక్ష్మణ్ బాపూజీ తపించారని పేర్కొన్నారు పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం పాటుపడాలని సంఘం ఐక్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సబ్బని రాజమల్లు,మండలప్రధాన కార్యదర్శి బైరి రాజా వీరు, శ్రీరాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సుధాకర్, క్యాషియర్ వొ డ్నాల రమేష్ , జిల్లా ప్రచార కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్, వొడ్నాల రాజయ్య, పద్మశాలిసంఘం నాయకులు, గోలి శ్రీకాంత్, బైరి కుమారస్వామి, గోలి రమణయ్య,చిలువేరు సంపత్ కుమార్ , కాసర్ల శ్రీనివాస్, సబ్బని శంకర్, ,గాజుల శ్రీనివాస్, గోలికేశవులు,గుడ్ల శ్రీనివాస్, రాజమౌళి,సంగం శ్రీనివాస్, చేరాల శంకర్,గుడ్లనరేష్, ఎలగందుల నగేష్, బండి మొగిలి గౌడరవీందర్, పాల్గొన్నారు.



## ఎంగిలిపూల బతుకమ్మతో సంబరాలు ప్రారంభం

- గ్రామాలలో ఉత్సాహంగా వేడుకలు.



జయశంకర్ భూపాలపల్లి / కాటారం,/ సెప్టెంబర్ 21, / అక్షరం న్యూస్ - తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రకృతి పువ్వులతో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా పువ్వులను పూజిస్తూ పకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప బతుకమ్మ పండుగను మహిళలు కన్నుల విందుగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా తీరక పువ్వుతో తంగేడు పువ్వు పట్టుక వచ్చి, చామంతి, గునుగు పువ్వు తో బతుకమ్మలను పేర్చుకొని వీధుల వెంట ప్రదర్శనగా వెళ్లి ఒకచోట చేర్చి సంస్కృతి సాంప్రదాయాలైన పాటలను పాడుతూ కోలాటాలను వేస్తూ గడిపారు. ఎంగిలి పువ్వు బతుకమ్మ తో ప్రారంభమై తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా మహిళలు నిర్వహిస్తారు. మండల కేంద్రంలో హనుమాన్ ఆలయం వద్ద మహిళలు బతుకమ్మ పాటలతో కోలాటాలతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాటారం తాజా మాజీ సర్పంచ్ తోట రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు...

## వాహనాల మెకానిక్లను ప్రభుత్వం ఆదుకోవాలి

- భీమా సౌకర్యం, సబ్సిడీ రుణాలు అందించాలి
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /21 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:

కార్లు, ట్రాక్టర్లు, లారీ తదితర భారీ వాహనాల మెకానిక్లను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని కోరారు.లక్ష్మీదేవిపల్లి మండలం, పాలకేంద్రం ఏరియాలో ఆదివారం జరిగిన కొత్తగూడెం ఏరియా వాహన మెకానిక్ల యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశానికి అతిథిగా హాజరైన జమలయ్య మాట్లాడుతూ మెకానిక్లకు ఆదాయ భరోసా లేకపోవడంతో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని, రోజువారీగా వచ్చే అరకొర ఆదాయం పేదలైన మెకానిక్ కుటుంబాల కడుపునింపడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీల రాకతో ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నైపుణ్యత పెంచేందుకు ప్రభుత్వం ద్వారా ఉచిత శిక్షణతోపాటు ఆధునిక పరికరాల కొనుగోలుకు బ్యాంకులద్వారా వంద శాతం సబ్సిడీ రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా భీమా చెల్లించాలని, విధినిర్వహణలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షల సహాయం అయించాలని, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, కుటుంబాలకు ఉచిత విద్య, వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. నయమైన డిమాండ్ల పరిస్కారంకోసం దశలవారీ ఆందోళనలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు గెడ్డాడు నగేష్, వాసిరెడ్డి మురళి, దీటి లక్ష్మీపతి, ఎండి యూసుఫ్, తోట రాజు, యూనియన్ నాయకులు గౌస్, అంజిరెడ్డి, అన్వర్ ఖాన్, నాగబాబు, కృష్ణ, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తు ప్రాణం తీసింది



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 21(అక్షరం న్యూస్ )

ఓదెల మండలం గుంపుల మానేరు వాగులో మద్యం మత్తులో మునిగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టిన ఎస్సై దీకొండ రమేష్ ఎస్సై చెప్పిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం రాచపల్లి గ్రామానికి చెందిన ఆరెల్ళి రవీందర్ (51) హమాలీ వృత్తి చేస్తున్న రవీందర్ తరచుగా మద్యం సేవించి కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడని పోలీసులు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం కూడా మద్యం సేవించి ఇంటికి రావడంతో భార్య, కుమారుడు మందలించగా గుంపులలో గల రామభద్ర ఆలయ సమీపానికి వెళ్లాడు. అనంతరం తన కుమారుడికి ఫోన్ చేసి అక్కడ ఉన్నానని తెలిపాడు. కుమారుడు దిలీప్, బంధువు రాజు అక్కడికి చేరుకోగా ఒడ్డున బట్టలు ఉండగా, రవీందర్ నీటిలో కనిపించాడు. బయటకు రావాలని కుమారుడు పిలవగా ప్రమాదవశాత్తు లోతైన నీటిలో కొట్టుకుపోయాడు. వెంటనే కుమారుడు బయటకు తీసుకురాగా అప్పటికే స్పృహ తప్పి ఉండడంతో 108 అంబులెన్స్ ద్వారా జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు మృతి చెందాడని ధృవీకరించారు. ఈ ఘటనపై దిలీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు.

## త్వరలో జిల్లాలో ఉద్యమకారుల బస్ యాత్ర
## ఐలయ్య యాదవ్



ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 21(అక్షరం న్యూస్)

ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు న్యాయం చేయాలి

ఉద్యమకారులకు పెద్దన్నగా రేవంతన్న నిలవాలి త్వరలో జిల్లాలో ఉద్యమకారుల బస్సు యాత్ర చేపట్టనున్నట్టు ఐలయ్య యాదవ్ అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దసరా తరువాత మన పెద్దపల్లి జిల్లాలోని అని మండలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్ యాత్ర చేపట్టనునామన్ని కావున జిల్లాలోని ఉద్యమకారులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు స్వరాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను త్యాగం చేసి రాష్ట్రం వచ్చిన తర్వాత అన్యాయానికి గురైన ఉద్యమకారులకు న్యాయం చేస్తామని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఉద్యమకారుల ఆత్మ గౌరవాన్ని నిలబెడతామని చెప్పడం పట్ల ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఉద్యమకారులకు రానున్న రోజుల్లో అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు ఉద్యమకారుల సంక్షేమమే తమకు ముఖ్యం అని పేర్కొన్నారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని అన్నారుజిల్లా మంత్రి శ్రీధర్ బాబు , పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంటు విజయ రమణ రావు , రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ఎంపీ వంశీ గార్ల నాయకత్వంలో తోరగా నాయ్యం చేస్తే బాగుంటుంది అని ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి , కందుల సదాశివ్, చర్లపల్లి సురేష్ గౌడ్ , వేయిగండ్ల తిరుపతి , పలకల నరసింహారెడ్డి , గజ్వేల్లి రాజేశం ,బూరుగుపల్లి పుల్లారెడ్డి పలకలకర్ణాకర్ రెడ్డి , మాచర్ల రవీందర్ , అట్టపెల్లి రాజు , వన్గముండయ్య , రామినేని శ్రీనివాస్ , కలవేని రాజయ్య ,కందుల రామయ్య , కందుల నరేష్ తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాలలో ఆణిముత్యాలు ఎం బి బి యస్ సీటు సాధించిన ఆకాష్ పటేల్

మద్నూర్ /సెప్టెంబర్ 21 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )




కామారెడ్డి జిల్లా మద్నూర్ ఉమ్మడి మండలమైన డోంగ్లీ గ్రామానికి చెందిన ఆనంద్ రామ్ చంద్ర పాటిల్ కుమారుడైన ఆకాష్ ఆనంద్ పాటిల్ విద్యార్థి నీట్ లొ మంచి ర్యాంకు సాధించి వైద్య (ఎం. బి. బి. యస్ ) సీటు సాధించడం జరిగింది. డోంగ్లీ మండల కేంద్రానికి చెందిన ఆనంద్ పటేల్ కుమారుడు వైద్య సీటు సాధించి తన సత్తా చాటడం జరిగింది. డోంగ్లీ గ్రామానికి చెందిన విద్యార్థికి సీటు రావడం తో గ్రామస్తులు, ఉమ్మడి మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర సరిహద్దు స్థాయిలో అరకొర విద్యా తో ఇక్కడి విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి పట్టుదల తో ఉన్నత విద్యాలతో పాటు వైద్య విధానంలో మంచి మార్కులు సాధించి ఎం. బి. బి. యస్ సీటు సాధించడం జరుగుతుందని తెలిపారు. ఆనంద్ పటేల్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రణాళిక, ఉపాధ్యాయల యొక్క తగు సూచనలు, సలహాలతో విద్యార్థులు ఇష్టం తో చదువు కొనసాగిస్తే మంచి మార్కులతో పాటు ఉన్నత లక్ష్యాలు సాధించడం సులభతరం కావడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మంచి వాతావరణం, విద్యా పట్ల మంచి ప్రోత్సాహం తో విద్యాను అందించాలని కోరారు. విద్యార్థుల యొక్క నైపుణ్యం వెనుకాల ఉపాధ్యాయుల యొక్క కృషి నిరంతరం కలిగి ఉండటం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో బస్సు సౌకర్యాలు లేని యెడల వంటి ప్రాంతాలలో విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి తో ఎం. బి. బి. యస్. సీట్లు సాధించడం గమనార్హం. విద్యార్థికి హైదరాబాద్ పట్టణంలో మంచి వైద్య కళాశాలలో సీటు రావడం జరిగిందని తెలిపారు. వైద్య కోర్సు పూర్తి చేసుకొని గ్రామాలలో వైద్య సేవాలు అందించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు

- **ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 21:



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఆడపడుచులు ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషంగా జరుపుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకాంక్షించారు. తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర మరియు నియోజకవర్గ ఆడబిడ్డలకు ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ప్రకృతిని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లోనే ప్రత్యేకతను చాటుకుందని తెలిపారు. తర తరాలుగా మహిళా సామూహిక శక్తికి ఐక్యతకు దర్పణంగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని అన్నారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దుల తో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ సందర్భంగా పల్లెలు, పట్టణాలు అనే బేధం లేకుండా మహిళలతో పిల్లా పాపలతో ప్రత్యేక సందడి నెలకొంటుందని తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డలు ఈ తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటా పాటలతో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో ప్రకృతి మాత బతుకమ్మ వెలుగులు నింపాలని ప్రార్థించారు.

# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి





ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 21 (అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని అన్ని గ్రామాల కూడలిలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు నిన్నంటాయితెలంగాణలోని సంప్రదాయాలకు సంస్కృతికి ప్రతీక బతుకమ్మ. ఈపండుగ వచ్చిందటే ఆడపడుచులకు ఎనలేని ఆనందం పూల పండుగ ప్రారంభమైంది. ఇక ఊరూవాడా మహిళలు బతుకమ్మలతో సందడి చేయనున్నారు. మొదటి రోజు ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగియనున్నాయి. ఆదివారం జరిగే ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలకు ఊరూ వాడా ముస్తాబయ్యాయి. తెలంగాణ పల్లె భాషలో చెప్పాలంటే తొలిరోజు ఎంగిలి పడి బతుకమ్మను పేరుస్తుంటారు. ఈ నేపథ్యంలోనే ఎంగిలి పూల బతుకమ్మ అనే పేరు వచ్చిందని పెద్దలు చెబుతుంటారు. తెలంగాణలో బతుకమ్మ పండుగ సందడి షురూ అయింది. ఆడబిడ్డలంతా తమ పుట్టిళ్లకు చేరుకుని తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబురాలు చేసుకునేందుకు సిద్ధమయ్యారు. ఆడపడచుల రాకతో ప్రతి ఇంటా కోలాహలం మొదలైంది. చదువు పేరిట ఇంటికి దూరంగా వెళ్లిన వాళ్లంతా తమ ఊళ్లకు చేరుకున్నారు. బంధువులు, స్నేహితులతో రాష్ట్రంలోని పల్లెలన్నీ కళకళలాడుతున్నాయి.

తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకల్లో మొదటి రోజు ఎంగిలిపూలు. ఈ ఎంగిలి పూల బతుకమ్మ మహాలయ అమావాస్య రోజున మొదలవుతుంది. ఆ రోజు పెద్దల ఆత్మకు శాంతి కలగాలని అనేక రకాల వంటలు చేసి వారికి తర్పనాలు ఇస్తారు. కొన్ని ప్రాంతాల్లో పెద్దల పేరు మీద బ్రాహ్మణులకు బియ్యం ఇస్తారు. దీన్ని పెత్రామాస అని కూడా అంటారుఅలా ఇచ్చిన తర్వాత భోజనం చేసి. తెలంగాణ పల్లె భాషలో చెప్పాలంటే ఎంగిలి పడి బతుకమ్మను పేరుస్తుంటారు. రాష్ట్రంలో ప్రతి ఆడపడుచు బతుకమ్మను స్వయంగా పేరుస్తుంది. వివిధ రకాల పూలతో.. భక్తిశ్రద్ధలతో. పేరుస్తారు. ఎంగిలిపూల బతుకమ్మ అనే పేరు రావడానికి మూడు రకాల కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. అందులో ఒకటి.. బతుకమ్మను పేర్చేటప్పుడు ఆ పూలకాడలను చేతులతో సమానంగా చించి వేస్తారు. కత్తితో కోసినా.. నోటితో కొరికనా ఆ పూలు ఎంగిలి అయినట్లు భావిస్తారు. పూర్వకాలంలో కొందరు మహిళలు నోటితో కొరికి బతుకమ్మ పేర్చడం వల్ల అప్పటి నుంచి పెత్రామాస రోజు ఆడే బతుకమ్మకు ఎంగిలిపూల బతుకమ్మ అనే పేరు వచ్చినట్లు చెబుతున్నారు. మరోకథ ఏంటంటే.. మొదటి రోజున బతుకమ్మను పేర్చడానికి ముందు రోజు రాత్రే పువ్వులు తీసుకొని వస్తారని.. ఆ పూలతో బతుకమ్మను పేర్చడం వల్ల ఎంగిలిపూల బతుకమ్మ అనే పేరువచ్చినట్లు ప్రతీతి. కొన్ని ప్రాంతాల్లో తిన్న తరువాత కూడా బతుకమ్మ పేరుస్తారని అందుకే ఆ పేరు వచ్చిందని చెబుతారు. ఎంగిలిపూలరోజున బతుకమ్మను పేర్చి.. సాయంత్రంపూట స్నేహితులు, బంధువులతో కలిసి ఆడబిడ్డలంతా ఎంతో సంబురంగా ఆడుకుంటారు. బతుకు దెరువు చెప్పే బతుకమ్మ పాటలన్నీ పాడుతూ ఆ పాటల వారసత్వాన్ని తర్వాత తరాలకు పంచుతుంటారు. ఈ పాటల్లో పంటలు సమృద్ధిగా పండాలని వరుణ దేవుణ్ని ప్రార్థిస్తారు. ప్రతి ఇంటా పాడిపంటలతో సుఖసంతోషాలు వెల్లివిరవాలని కోరుకుంటారు. అక్కాచెల్లెళ్లు, అన్నాదమ్ములు, తండ్రీపిల్లు ఇలా అన్ని బంధాల విలువలు తెలిపే రకరకాల పాటలు పాడుతుంటారు. ఎంగిలిపూల రోజున నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు. ఇలా తొమ్మిది రోజులు ఒక్కోరోజు ఒక్కో నైవేద్యాన్ని సమర్పిస్తారు.

చీకటి పడే వరకు మహిళలంతా బతుకమ్మ ఆడుకుని.. చీకటిపడుతోందనగా.. బతుకమ్మలను తలపై పెట్టుకుని ఊళ్లో ఉన్న చెరువువైపు ఊరేగింపుగా బయల్దేరుతారు. పాటలు పాడుతూ బతుకమ్మను గంగమ్మ ఒడికి చేరుస్తారు. తర్వాత ఇంటి నుంచి తీసుకొచ్చిన నైవేద్యాన్ని గౌరమ్మకు సమర్పించి.. ఒకరికొకరు పంచిపెడతారు. బతుకమ్మ పేర్చిన ఖాళీ షిబ్బి, తాంబాలంతో పాటలు పాడుకుంటూ.. బతుకమ్మను గుర్తు తెచ్చుకుంటూ తిరిగి రేపు మళ్లీ వస్తామని చెబుతూ ఇళ్లకు చేరతారు.

తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ వేడుకల్లో ఒక్కో రోజుది ఒక్కో ప్రత్యేకత. రోజుకో రకమైన పూలతో. రోజుకో ప్రత్యేకమైన నైవేద్యాన్ని గౌరమ్మకు సమర్పిస్తారు.

### ఎంగిలి పూల బతుకమ్మ:

బతుకమ్మ పండుగలో మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ తో ప్రారంభమవుతుంది. దీనిని పెత్రమాస అని కూడా పిలుస్తారు. అమ్మవారికి మహిళలు నైవేద్యంగా నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి ప్రత్యేకంగా తయారు చేసిన వస్తువులను తల్లికి సమర్పిస్తారు.

### అటుకుల బతుకమ్మ:

రెండో రోజు అటుకుల బతుకమ్మ జరుపుకుంటారు. ఆశ్వయుజ మాసంలో వచ్చే శుద్ధ పాడ్యమి నాడు ఘనంగా జరుగుతుంది. అమ్మవారికి నైవేద్యంగా సప్పిడి పప్పు అటుకులు కలిపి ప్రత్యేకంగా తయారు చేసిన పదార్థాన్ని సమర్పిస్తారు.

### ముద్దపప్పు బతుకమ్మ:

బతుకమ్మ పండుగలో మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ జరుపుకుంటారు. బతుకమ్మ పండుగలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది, ఎందుకంటే ఇది ఆడపడుచుల ఉత్సాహాన్ని ఆత్మీయ భక్తిని మరో దశకు తీసుకెళ్తుంది. ఉడికించిన ముద్దపప్పు, పాలు, బెల్లం వంటివి కలిపి, తానీ సూత్రం పూర్వకంగా అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ముద్దపప్పు బతుకమ్మలో నైవేద్యంగా పెట్టే ఈ పదార్థాలు శుద్ధి, సమృద్ధి, ఆనందాన్ని సూచిస్తాయి.

### నానబియ్యం బతుకమ్మ

బతుకమ్మ పండుగలో నాలుగో రోజు జరుపుకునే బతుకమ్మను నానబియ్యం బతుకమ్మ అని పిలుస్తారు. బతుకమ్మ పండుగలో ప్రత్యేక స్థానం కలిగినది, ఎందుకంటే ఇది పండుగలోని మధ్య దశలోని ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది. ఆడపడుచులు బతుకమ్మను ఘనంగా పూజించి, అందులో బియ్యం, పాలు, బెల్లం కలిపి తయారు చేసిన పదార్థాలను గౌరమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. నానబియ్యం బతుకమ్మ లో సమర్పించే నైవేద్యం శుద్ధి, సమృద్ధి కుటుంబంలో ఐక్యత ను సూచిస్తుంది.

### అట్ల బతుకమ్మ

ఐదో రోజు జరుపుకునే బతుకమ్మను అట్ల బతుకమ్మ అని పిలుస్తారు. బతుకమ్మ పండుగలో ప్రత్యేకమైనదిగా గుర్తింపు పొందినది, ఎందుకంటే ఇంతకు ముందు జరిగిన మూడు%-%నాలుగు రోజుల పూజా, నైవేద్యాల తర్వాత ఈ రోజు ప్రత్యేక రీతిలో అట్లు తయారుచేసి అమ్మవారికి సమర్పిస్తారు. ఈ రోజున ఆడపడుచులు అట్లను ప్రత్యేకంగా తయారు చేసిన బతుకమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. అట్లను తయారుచేసే విధానం ప్రతి కుటుంబంలో వేర్వేరు ఉండవచ్చు, కానీ ప్రధానంగా మిరియాలు, చక్కెర లేదా బెల్లం కలిపి రుచికరంగా తయారు చేస్తారు. ఈ నైవేద్యం ద్వారా భక్తి, సన్మానం, కుటుంబ శ్రేయస్సు మరియు సంప్రదాయ విలువలను ప్రతిబింబిస్తుంది.

### అలిగిన బతుకమ్మ

బతుకమ్మ పండుగలో ఆరో రోజు జరుపుకునే బతుకమ్మను అలిగిన బతుకమ్మ అని పిలుస్తారు. ఈ రోజు ప్రత్యేకత ఏమిటంటే, అంతకుముందు జరిగిన రోజుల్లో విధంగా బతుకమ్మకు ఎలాంటి నైవేద్యం సమర్పించవద్దు. అందుకే దీన్ని 'అలిగిన బతుకమ్మ' అని పేర్కొంటారు. ఈ రోజున పండుగలో ప్రధాన ఉద్దేశ్యం ఆడపడుచులు విశ్రాంతి, సాంత్వన పొందడం. నైవేద్యం లేకపోవడం వల్ల భక్తులు, కుటుంబ సభ్యులు పూజ, పాటలలో భాగంగా పండుగను కొనసాగిస్తూ, మిగతా రోజులకన్నా తక్కువ ఉత్సాహంతో జరుపుకుంటారు.

### వేపకాయల బతుకమ్మ

బతుకమ్మ పండుగలో ఏడో రోజు జరుపుకునే బతుకమ్మను వేపకాయల బతుకమ్మ అంటారు. ఈ రోజు ప్రత్యేకత ఏమిటంటే, బియ్యం పిండిని బాగా కలిపి, చిన్న చిన్న వేప పండ్ల ఆకారంలో తయారు చేస్తారు. ఈ ప్రత్యేకంగా తయారు చేసిన వేపకాయలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. వేపకాయల బతుకమ్మ సందర్భంగా ఆడపడుచులు పండుగ పాటలు పాడుతూ, బతుకమ్మ చుట్టూ రకరకాల నృత్యాలు చేస్తారు. ఇది పండుగలో ఒక ప్రత్యేక దశగా, ముందస్తు పూజా సంప్రదాయాలను కొనసాగించడమే లక్ష్యం.

### వెన్నముద్దల బతుకమ్మ

బతుకమ్మ పండుగలో ఎనిమిదో రోజు న నైవేద్యంగా నువ్వులు, వెన్న నేయ్యి బెల్లం కలిపి చిన్న వెన్నముద్దలుగా తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు

### సద్దుల బతుకమ్మ

ఐదు రకాల వంటలు తయారు చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. పెరుగు అన్నం,చింతపండు పులిహోర,నిమ్మకాయ అన్నం, కొబ్బరన్నం, నువ్వులన్నం.ఐదు రకాల సద్దులు ఉంటాయి. బతుకమ్మ పండుగలో ఈ తొమ్మిది రోజులు ప్రతిరోజూ ప్రత్యేకమైన నైవేద్యాలతో బతుకమ్మను పూజిస్తారు. బతుకమ్మ సంబురాలంటే ఆడబిడ్డలతో పాటు చిన్నపిల్లలకు ఎంతో ఇష్టం. ఉదయాన్నే తమ తండ్రి, సోదరులతో వెళ్లి బతుకమ్మ పేర్చడానికి కావాల్సిన పూలు సేకరిస్తారు. తల్లి లేదా సోదరి బతుకమ్మను పేరుస్తుంటే ఆసక్తిగా చూస్తుంటారు. ఇంట్లో తమ అక్కాచెల్లెల్లు బతుకమ్మ పండుగ ఆడుకోవడానికి వెళ్తే వారితో పాటే ప్రతిరోజు వెళ్తారు. ఓ పక్కన వారు బతుకమ్మ ఆడుకుంటుంటే.. మరోపక్కన వీళ్లు కేరింతలు కొడుతుంటారు. చివర్లో నైవేద్యం పంచేటప్పుడు అందరు పరుగెత్తుకుంటూ వెళ్లి.. నాక్కావాలంటే నాకు కావాలని అల్లరి చేస్తుంటారు. తొమ్మిది రోజుల పాటు ఎంతో సందడి చేస్తారు.

## భవిష్యత్ అణు ప్రాజెక్టులకు ఇంధనాన్ని నిర్ధారించుకోవడానికి విదేశాలలో యురేనియం ఆస్తులను కొనుగోలు చేయాలని చూస్తున్న ఎన్టిపిసి



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భవిష్యత్ అణు ప్రాజెక్టులకు ఇంధనాన్ని నిర్ధారించుకోవడానికి విదేశాలలో యురేనియం ఆస్తులను కొనుగోలు చేయాలని ఎన్టిపిసి దృష్టి సారిస్తోంది. 2047 నాటికి 49 వేల మెగావాట్ల అణు విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి ఎన్టిపిసి ప్రణాళికలు రచించింది. ఈ నెలలోనే రాజస్థాన్లో అను విద్యుత్తు ప్లాంట్ ప్రారంభం కానున్నది. స్వదేశీ విద్యుత్ దిగ్గజం ఎన్‌టిపిసి, క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలోకి వైవిధ్యభరితంగా అడుగుపెడుతోంది, తన భవిష్యత్ అణు ప్రాజెక్టులకు ఇంధన లభ్యతను నిర్ధారించడానికి విదేశాలలో యురేనియం ఆస్తులను కొనుగోలు చేయాలని చూస్తోందని కంపెనీ అధికారి ఒకరు తెలిపారు1975లో థర్మల్ ఆధారిత విద్యుత్ జనరేటర్‌గా స్థాపించబడిన ఎన్ టి పి సి లిమిటెడ్ (గతంలో నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్), కొత్త విద్యుత్ ఉత్పత్తి పద్ధతుల్లోకి వైవిధ్యభరితంగా వెళుతూనే తన సామర్థ్యాన్ని పెంచుకుంటోంది. బొగ్గు, గ్యాస్/ద్రవ ఇంధనం, హైడ్రో మరియు సౌర వంటి ఇంధన వనరుల ఆధారంగా గ్రూప్ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద విద్యుత్ జనరేటర్ 83,026 మెగావాట్ల స్థాపిత సామర్థ్యాన్ని కలిగి ఉంది.శిలాజ ఇంధన ఆధారితేతర ఇంధన ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి, కంపెనీ భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో జాయింట్ వెంచర్ మార్గం ద్వారా మరియు వ్యక్తిగతంగా అణు ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు కలిగి ఉంది."ఇంధనం కోసం, విదేశాలలో యురేనియం ఆస్తులను కొనుగోలు చేసే అవకాశాన్ని మేము అన్వేషిస్తున్నాము. ఈ దిశలో విదేశీ యురేనియం ఆస్తుల ఉమ్మడి సాంకేతిక-వాణిజ్యపరమైన శ్రద్ధ కోసం యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్తో. ముసాయిదా అవగాహన ఒప్పందం (అవగాహన ఒప్పందం)ను మా బోర్డు ఇప్పటికే ఆమోదించింది" అని అధికారి తెలిపారు .

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

జనగామ,జఫర్ గడ్, సెప్టెంబర్ 21,అక్షరంన్యూస్: జనగామ జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22న జనగాం జిల్లా కేంద్రంలో

బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం జిల్లా జోన్ చైర్మన్ గందె సోమన్న,సేవాదళ్ జిల్లా కార్యదర్శి బోనగిరి శ్రవణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుచూ తెలంగాణ ఆడపడుచులకు ప్రీతికరమైన పండుగలలో బతుకమ్మ పర్వదినంకు అత్యంత ప్రాముఖ్యత ఉందని, ప్రకృతితో మమేకమై నటువంటి ఈ పండుగను ఆర్యవైశ్య జిల్లా సంఘం అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ప్రోత్సాహంతో మహిళా విభాగం పెద్ద ఎత్తున బతుకమ్మ సంబురాలను జనగాంలో గాయత్రీ పంక్షన్ హాలులో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ ఉత్సవాలలో అందంగా పెర్చబడిన బతుకమ్మలకు బహుమతులుంటాయన్నారుఈ కార్యక్రమంలో మండల మహిళా సంఘం పీఎస్ టీ అంచూరి కమల,దాంశెట్టి శ్రావ్య,దొడ్డ ఉమ పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

- ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి.




హుస్నాబాద్/సిద్దిపేట సెప్టెంబర్ 21(అక్షరం న్యూస్)

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో పలు కాలనీల్లో బతుకమ్మ పండుగ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్న ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ఆడపడుచులకు తెలంగాణ అక్కా చెల్లలకు తొలి రోజు బతుకమ్మ ఆడుతున్న సందర్భంగా ప్రభుత్వం పక్షాన ఎంగిలిపుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.పండగ సందర్భంగా మీ అందరికీ శుభం జరగాలని, అదేవిధంగా 9 రోజుల పాటు ఎంగిలి పూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు జరిగే పండగకు అన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు.హుస్నాబాద్ ప్రజలు పండగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

### ఓదెల రైల్వే స్టేషన్లో మందు తాగుతూ

# అడ్డంగా దొరికిన వైనం రైల్వే ఎంప్లాయిలా ప్రైవేట్ వ్యక్తులా ?





ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 21

(అక్షరం న్యూస్) స్థానిక వివరాలకు వెళితే ఓదెల రైల్వే స్టేషన్ ని తాగుబోతులకు అడ్డాగా మారిందని చెప్పకనే చెప్పచ్చు గత రాత్రి దాదాపు 11 12 గంటల సమయంలో కొంతమంది వ్యక్తులు టికెట్లు ఇచ్చే కౌంటర్ ఆఫీస్ లోనే బారు ఓపెన్ చేసి మందు తాగుతున్నట్టు తెలవడంతో గ్రామ యువకులు పట్టుకోవడానికి ప్రయత్నించగా అక్కడనుండి చిన్నగా జారుకున్నారని పలువురు తెలియజేశారు ఇంత జరుగుతున్న ఏ ఒక్కరు కూడా దీనిపై నోరు మెదపడం లేదని కేవలం అసంఘిక కార్యకలాపాలకు అడ్డగా ఓదెల రైల్వే స్టేషన్ మారిందని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు పొద్దందా ప్రయాణికులతో సందడిగా ఉండే రైల్వే స్టేషన్ సాయంత్రం అయితే తాగుబోతులకు అడ్డగా మారుతుందని ఇలాంటి సమయంలో రైల్వే ప్రయాణికులకు ఏదన్న జరగరానిది జరిగితే ఎవరూ బాధ్యులని దీన్ని బట్టి చూస్తే ప్రయాణికులకు భయం గుప్పెట్లో ప్రయాణిస్తున్నారని అర్థమవుతుంది ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఓదెల రైల్వే స్టేషన్లో దాపురించిందని ఎవరైనా మహిళలు గాని ఒంటరి వారు గాని రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం మీద కనబడితే ఏం జరుగుతుందో అని భయభ్రాంతులకు గురవుతున్నారని స్టేషన్ ప్రయాణికుల సెక్యూరిటీ కోసం సీసీ కెమెరాలు లేకపోవడమే ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందని పలువురు విమర్శిస్తున్నారు ఎంతోమందిని గమ్యస్థానాలకు చేర్చే ఈ రైల్వే స్టేషన్ ఇలాంటి దుస్థితి రావడం క్షమించరాని నేరమని అదే విధంగా మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లే భక్తులు మనోభావాలు కూడా దెబ్బతిని విధంగా ఉన్నాయని ఇది కొంతకాలంగా నిర్విఘ్నంగా కొనసాగుతుందని పలు విమర్శలు ఉన్నాయి అందుకోసమే ప్లాట్ఫారంపై లైటింగ్ పెట్టకపోవడం ఇది నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు వెంటనే రైల్వే అధికారులు దీనిపై విచారణ చేపట్టి ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు ప్రయాణికులు కోరుతున్నారు లేదంటే ఓదెల రైల్వే స్టేషన్ కు ఇది ఒక మాయని మచ్చగా మిగిలిపోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదే విధంగా అన్ని ట్రైన్లు వెళ్లిపోవడంతో తాళాలు వేసుకొని వెళ్లే సిబ్బంది మరి వీళ్ళ చేతికి తాళాలు ఎట్లా వచ్చినట్టు అసలు దొంగలు ఎవరు? దీని వెనుక అసలు ఏమి నడుస్తున్నది దీనిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రైల్వే అధికారులపై ఎంతైనా ఉంది వెంటనే దీనిపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని.అదేవిధంగా స్టేషన్ సెక్యూరిటీ ప్రయాణికుల సెక్యూరిటీ సీసీ కెమెరాలు ఫ్లాట్ ఫారం పై వెళ్తురు కూడా ఎంతో అవసరమని అధికారులు ఆ ప్రయత్నం చేసి ప్రయాణికులకు భరోసా కల్పించాలని పలువురు కోరుతున్నారు

# తీరొక్క పూలతో కొలువుదీరిన బతుకమ్మ





- రమణీయంగా ప్రారంభమైన బతుకమ్మ

జనగామ జిల్లా//రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 21: తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుపుకునే బతుకమ్మ వేడుకలుమండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం ఉత్సహంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని శ్రీమహాదేవ స్వామి ఆలయం ముందు, బొడ్రాయి, ఆర్యవైశ్య భవన్, వెల్ది క్రాస్ రోడ్డు సమీపంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం, రైల్వే స్టేషన్ వెనుక కాలనీలోని మైసమ్మ గుడి వద్ద మహిళలు బతుకమ్మ..బతుకమ్మ...ఊయ్యాలో..అంటూ ఉత్సహాపూరిత వాతావరణంలో బతుకమ్మ పండుగ ప్రారంభ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసంలో అమావాస్య నుంచి ప్రారంభమయ్యే మెదటి రోజు బతుకమ్మను ఎంగిలిపూలు అని, చివరి రోజు సద్దు బతుకమ్మ అని అంటారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన ఈ పండుగ రోజు తంగేడు, గునుగు, బంతి, చామంతి పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను మహిళలు పిల్లపాపలతో చేతపట్టుకొని వెళ్లి .. ఒక చోట పెట్టి వలయకారంలో లయబద్ధంగా తిరుగుతూ.బతుకమ్మ.. బతుకమ్మ..ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఉత్సహంగా ఆడి.. పాడడం ఆనవాయితి.. అనంతరం వారి వెంట తెచ్చుకున్న పలహారలను ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకొని మొదటి రోజు బతుకమ్మ-వేడుకలను రమణీయంగా జరుపుకున్నారు.

# బతుకమ్మ పేర్చిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





- ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ

జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 21:

హనుమకొండ, కనకదుర్గ కాలనీలోని తన నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని స్వయంగా బతుకమ్మ పేర్చారు. ఈ సందర్భంగా ఎంపీతో పాటు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని బతుకమ్మ పేరుస్తూ సాంప్రదాయ గీతాలు పాడుతూ పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అన్నారు. పూలతో నింపిన బతుకమ్మ మన రాష్ట్ర ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. రంగురంగుల పూలతో తయారు చేసిన బతుకమ్మలో ప్రకృతి అందాలు దాగి ఉంటాయన్నారు. ఈ పండుగ మన అక్కాచెల్లెళ్ల బంధాలను మరింత బలపరుస్తూ, కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతుందని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి, మహిళల ఐక్యతకు, ప్రకృతి పట్ల గౌరవానికి ప్రతీక అన్నారు. ఈ పండుగ సామాజిక ఐక్యతకు, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తూ కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతుందని ఎంపీ వెల్లడించారు. ప్రతి ఇంటిలో బతుకమ్మ పండుగ సంతోషంగా జరగాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు,అలాగే, బతుకమ్మ ద్వారా తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి భవిష్యత్ తరాలకు చేరేలా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు. పండుగల ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింతగా పెంపొందుతుందని అన్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609